25-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు అనంతమైన తండ్రిని స్మృతి చేయండి, ఇందులోనే జ్ఞానం, భక్తి మరియు వైరాగ్యం, మూడు ఇమిడి ఉన్నాయి, ఇది కొత్త చదువు"

ప్రశ్న:- సంగమంలో జ్ఞానం మరియు యోగంతో పాటు భక్తి కూడా నడుస్తుంది - అది ఎలా?

జవాబు:- వాస్తవానికి యోగాన్ని భక్తి అని కూడా అనవచ్చు, ఎందుకంటే పిల్లలైన మీరు అవ్యభిచారి స్మృతిలో ఉంటారు. మీ ఈ స్మృతి జ్ఞాన సహితమైనది, అందుకే దీనిని యోగం అని అన్నారు. ద్వాపరం నుండి కేవలం భక్తి ఉంటుంది, జ్ఞానం ఉండదు, అందుకే ఆ భక్తిని యోగం అని అనరు. అందులో లక్ష్యము-ఉద్దేశ్యము ఏమీ లేదు. ఇప్పుడు మీకు జ్ఞానం కూడా లభిస్తుంది, యోగం కూడా చేస్తారు, అంతేకాక మీకు అనంతమైన సృష్టి పట్ల వైరాగ్యము కూడా ఉంది.

పాట:- ఎవరో నన్ను తనవారిగా చేసుకొని... (కిసీనే అపనా బనా కే...)

ఓం శాంతి. అనంతమైన తండ్రి అర్థం చేయిస్తున్నారు - శాస్త్రాల చదువు అనేది చదువు ఏమీ కాదు ఎందుకంటే శాస్త్రాల చదువులో లక్ష్యము-ఉద్దేశ్యము ఏమీ లేదు. శాస్త్రాల ద్వారా ప్రపంచము గురించి ఏమీ తెలియదు, అమెరికా ఎక్కడ ఉంది, దానిని ఎవరు కనుగొన్నారు, ఈ విషయాలు శాస్త్రాలలో లేవు. ఫలానావారు కనుగొన్నారు అని అంటారు. నివాసముండేందుకని ఇతర ప్రదేశాలను వెతుకుతారు. మనుష్యులు ఎంతగానో పెరిగిపోయారు అన్నది కనిపిస్తుంది, మరి ఉండేందుకు భూమి అయితే కావాలి కదా. ఇప్పుడు ఈ విషయాలన్నీ చదువుకు సంబంధించినవి, దీనిని ఎడ్యుకేషన్ అని అంటారు. మీది కూడా ఎడ్యుకేషన్. దీనిని ఆశ్రమము అని అనాలా లేక ఇన్స్టిట్యూషన్ అని అనాలా లేక యూనివర్సిటీ అని అనాలా? ఇందులో అన్నీ వచ్చేస్తాయి. ఆ చదువులోని మ్యాపులు మొదలైనవి వేరు. శాస్త్రాల ద్వారా ప్రకాశము లభించదు, చదువు ద్వారా ప్రకాశము లభిస్తుంది. మీది కూడా చదువే. వైకుంఠము అని దేనిని అంటారు? ఇది ఆ చదువులోనూ లేదు, అలాగే శాస్త్రాల చదువులోనూ లేదు. ఈ జ్ఞానం కొత్తది, దీనిని ఒక్క తండ్రే తెలియజేస్తారు. మనుష్యులైతే స్వర్గము, నరకము అన్నీ ఇక్కడే ఉన్నాయి అని అంటారు. స్వర్గము, నరకము అని వేటిని అంటారు అనేది తండ్రే అర్థం చేయిస్తారు. ఈ విషయాలు శాస్త్రాలలోనూ లేవు, అలాగే ఆ చదువులోనూ లేవు. కొత్త విషయాలు అయిన కారణంగా మనుష్యులు తికమకపడతారు, ఇటువంటి జ్ఞానాన్ని ఎప్పుడూ వినలేదు అని అంటారు. ఇవి అద్భుతమైన కొత్త విషయాలు, వీటిని ఎప్పుడూ ఎవ్వరూ వినిపించలేదు. ఇవి తప్పకుండా కొత్త విషయాలు. వీటిని ఆ చదువు చెప్పేవారూ వినిపించలేరు, అలాగే సన్యాసులు మొదలైనవారు వినిపించలేరు, అందుకే పరమపిత పరమాత్మనే జ్ఞానసాగరుడు అని అంటారు. వారు అనంతమైన చరిత్ర-భౌగోళాల కూడా అర్థం చేయిస్తారు. జ్ఞానం ద్వారా స్వర్గము మరియు నరకముల విస్తారాన్ని కూడా వినిపిస్తారు. ఇవి కొత్త విషయాలు కదా. ఈ చదువులో అన్నీ ఉన్నాయి - జ్ఞానం కూడా ఉంది, యోగం కూడా ఉంది, చదువు కూడా ఉంది, భక్తి కూడా ఉంది. యోగాన్ని భక్తి అని కూడా అనవచ్చు, ఎందుకంటే ఒక్కరితో యోగాన్ని జోడించాల్సి ఉంటుంది, వారిని స్మృతి చేయాల్సి ఉంటుంది. ఆ భక్తులు కూడా స్మృతి చేస్తారు, పూజలు చేస్తారు, గానం చేస్తారు. ఆ భక్తి చేయడమనేది యోగం కాదు. ఉదాహరణకు మీరా ఉన్నారనుకోండి, ఆమె శ్రీకృష్ణునితో యోగాన్ని జోడించేవారు, అతడిని తలచుకుంటూ ఉండేవారు, కానీ దానిని భక్తి అని అంటారు. ఆమె బుద్ధిలో లక్ష్యము, ఉద్దేశ్యము ఏమీ లేదు. దీనిని జ్ఞానము అని కూడా అంటారు, భక్తి అని కూడా అంటారు. యోగాన్ని జోడిస్తారు, ఒక్కరినే స్మృతి చేస్తారు. సత్యయుగంలో భక్తి ఉండదు, జ్ఞానమూ ఉండదు. సంగమములో జ్ఞానం మరియు భక్తి, రెండూ ఉన్నాయి మరియు ద్వాపరం నుండి మొదలుకొని కేవలం భక్తి కొనసాగుతూ వచ్చింది. ఎవరినైనా తలచుకోవడమంటే దానిని భక్తి అని అంటారు. ఇక్కడ ఇది జ్ఞానం కూడా, యోగం కూడా, భక్తి కూడా. అర్థం చేసుకోగలుగుతారు. వారు కేవలం భక్తులు, తత్వముతో యోగము జోడిస్తారు. కానీ వారిది అనేకులతో యోగము, అందుకే వారిని భక్తులు అని అంటారు. మీది అవ్యభిచారీ యోగము. ఇక్కడ జ్ఞానసాగరుడు స్వయంగా కూర్చొని చదివిస్తారు. వారితో యోగాన్ని జోడించాల్సి ఉంటుంది. వాళ్ళకు ఆత్మ గురించే తెలియదు, మనకు తెలుసు. పరమపిత పరమాత్మ అయిన తండ్రితో బుద్ధియోగాన్ని జోడించడం ద్వారా మనం తండ్రి వద్దకు వెళ్ళిపోతాము. వారు హనుమంతుడిని తలచుకుంటే వారి సాక్షాత్కారము కలుగుతుంది, అది వ్యభిచారీ స్మృతి. ఇది అవ్యభిచారీ యోగము. కేవలం తండ్రి ఒక్కరినే స్మృతి చేయాలి, ఇందులో జ్ఞానం, భక్తి, వైరాగ్యం అన్నీ కలిసి ఉన్నాయి. అక్కడ వాళ్ళవన్నీ వేర్వేరు. భక్తి వేరు, జ్ఞానం కూడా కేవలం శాస్త్రాలదే, వైరాగ్యం కూడా హద్దులోనిదే. ఇక్కడ ఇది

అనంతమైన విషయము, మనకు అనంతమైన తండ్రి గురించి తెలుసు, అందుకే వారిని స్మృతి చేస్తాము. వాళ్ళు శివుడిని స్మృతి చేసినా కానీ వికర్మలు వినాశనమవ్వవు, ఎందుకంటే వారి కర్తవ్యము గురించి తెలియదు. వికర్మలు వినాశనమవ్వడానికి సంబంధించిన జ్ఞానమే లేదు. ఇక్కడ తండ్రి స్మృతి ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. అక్కడ కాశీలో కత్తుల బావిలో దూకి బలి అయితే వికర్మలు వినాశనమవుతాయి. కర్మభోగాన్ని అనుభవించాల్సి ఉంటుంది. కానీ మీ వలె మెల్ల-మెల్లగా కర్మాతీతులుగా అవుతారని కాదు. అలా జరుగదు. వారి వికర్మలు శిక్షలను అనుభవిస్తూ-అనుభవిస్తూ సమాప్తమవుతాయి, అంతేకానీ అవి క్షమించబడవు. కావున ఇది చదువు కూడా, జ్ఞానం కూడా, యోగం కూడా, ఇందులో అన్నీ ఉన్నాయి. నేర్పించేవారు ఒక్క తండ్రే. దీనిని ఆశ్రమము లేక ఇన్స్టిట్యూషన్ అని అంటారు. ఇది చాలా బాగా వ్రాయబడి ఉంది. పూర్వము ఉన్న ఓం మండలి అన్న పేరు తప్పు. ఇప్పుడు అర్థమైంది. ఇప్పుడున్న పేరు చాలా బాగుంది. మీరు కూడా బ్రహ్మాకుమారులే అని ఎవరికైనా అర్థం చేయించవచ్చు. తండ్రి సర్వుల రచయిత, వారు మొట్టమొదట సూక్ష్మవతనాన్ని రచించాల్సి ఉంటుంది. బ్రహ్మా, విష్ణు, శంకరులు సూక్ష్మవతనవాసులు. కొత్త సృష్టిని రచించాలంటే తప్పకుండా ప్రజాపిత బ్రహ్మా కావాలి. సూక్ష్మవతనవాసి అయితే ఇక్కడకు రాలేరు. వారు సంపూర్ణమైనవారు, అవ్యక్తమైనవారు. ఇక్కడ సాకార బ్రహ్మా కావాలి కదా. వారు ఎక్కడి నుండి వస్తారు? మనుష్యులు ఈ విషయాలను అర్థం చేసుకోలేరు. చిత్రాలైతే ఉన్నాయి కదా. బ్రహ్మా నుండి బ్రాహ్మణులు జన్మించారు. కానీ బ్రహ్మా ఎక్కడి నుండి వచ్చారు. దత్తత తీసుకోవడం జరుగుతుంది. ఏ విధంగా ఎవరైనా రాజుకు పిల్లలు లేకపోతే దత్తత తీసుకుంటారు. అలాగే తండ్రి కూడా వీరిని దత్తత తీసుకున్నారు, తర్వాత పేరు మార్చి ప్రజాపిత బ్రహ్మా అన్న పేరు పెట్టారు. పైన ఉన్న ఆ బ్రహ్మా అయితే కిందకు రాలేరు. కింద ఉన్నవారే పైకి వెళ్ళాల్సి ఉంటుంది. వారు అవ్యక్తమైనవారు, వీరు వ్యక్తములో ఉన్నవారు. కావున ఈ రహస్యాన్ని కూడా బాగా అర్థం చేసుకోవాలి ఎందుకంటే అందరికీ ప్రశ్న తలెత్తుతుంది. ఏమంటారంటే - ఈ దాదాను ఒక్కోసారి బ్రహ్మా అని, ఒక్కోసారి భగవంతుడు అని, ఒక్కోసారి శ్రీకృష్ణుడు అని అంటారు... ఇప్పుడు వీరిని భగవంతుడు అసైతే అనడం జరగదు. ఇకపోతే బ్రహ్మా మరియు శ్రీకృష్ణుడు అని అనవచ్చు ఎందుకంటే శ్రీకృష్ణుడు సుందరము నుండి శ్యామముగా అవుతారు. ఎప్పుడైతే రాత్రి ఉంటుందో, అప్పుడు బ్రహ్మా అని అంటారు, ఎప్పుడైతే పగలు ఉంటుందో అప్పుడు శ్రీకృష్ణుడు అని అంటారు. శ్రీకృష్ణుని ఆత్మకు ఇప్పుడు ఇది అంతిమ జన్మ మరియు శ్రీకృష్ణుని జన్మ అనేది ఆది జన్మ. ఈ విషయాన్ని స్పష్టం చేసి రాయవలసి ఉంటుంది. రాధ-కృష్ణుల లేక లక్ష్మీ-నారాయణుల యొక్క 84 జన్మల గురించి తెలియజేయాల్సి ఉంటుంది. ఇక్కడ మళ్ళీ వారిని దత్తత తీసుకుంటారు. బ్రహ్మా యొక్క పగలు మరియు బ్రహ్మా యొక్క రాత్రి ఉంటాయి, అవే మళ్ళీ లక్ష్మీ-నారాయణుల పగలు మరియు రాత్రి. వారి వంశావళికి కూడా అలాగే ఉంటుంది.

మీరు ఇప్పుడు బ్రాహ్మణ కులానికి చెందినవారు, తర్వాత దేవతా కులానికి చెందినవారిగా అవుతారు. కావున ఇవి బ్రహ్మాకుమార-కుమారీలకు కూడా పగలు మరియు రాత్రి అవుతాయి కదా. ఇవి బాగా అర్థం చేసుకోవాల్సిన విషయాలు. చిత్రాలలో కూడా స్పష్టంగా ఉంది - కింద తపస్య చేస్తున్నారు, ఇది అంతిమ జన్మ. బ్రహ్మా ఎక్కడి నుండి వచ్చారు? ఎవరి ద్వారా జన్మ తీసుకుంటారు? బ్రహ్మాను దత్తత తీసుకుంటారు. ఏ విధంగా రాజు దత్తత తీసుకుంటారు, ఆ తర్వాత దత్తత తీసుకున్నవారిని రాజకుమారుడు అని పిలుస్తారు. ఫలానా స్థానానికి రాజకుమారుడు అంటూ ట్రాన్స్ఫర్ చేస్తారు. అంతకుముందు అతను రాజకుమారుడు కాదు. రాజు దత్తత తీసుకోవడంతో రాజకుమారుడు అన్న పేరును పెట్టారు. ఈ ఆచారము కొనసాగుతూ వచ్చింది. పిల్లలకు ఇది బుద్ధిలోకి రావాలి. తండ్రి పాత ప్రపంచ వినాశనాన్ని మరియు కొత్త ప్రపంచ స్థాపనను ఎలా చేస్తారు అనేది ప్రపంచానికి తెలియదు. ఈ ప్రకాశము పిల్లలైన మీకు ఉంది. మీలో కూడా నంబరువారుగా ఉన్నారు. ముమ్ముందు చిన్న-చిన్న కుమార్తెలు కూడా చాలా చురుకుగా అవుతూ ఉంటారు ఎందుకంటే వారు కుమారీలు. కుమారీల ద్వారా బాణాలను వేయించారని రాసి ఉంది కూడా. కుమారీల చమత్కారము నంబరువన్ లోకి వెళ్ళింది. మమ్మా కూడా కుమారీయే, అందరికన్నా వేగంగా ముందుకు వెళ్ళారు. కూతురు తల్లిని ప్రత్యక్షం చేస్తుంది అని అంటారు. తల్లి అయితే ఎవరితోనూ కూర్చొని మాట్లాడరు. ఈ తల్లి గుప్తముగా ఉన్నారు, ఆ మమ్మా ప్రత్యక్షంగా ఉన్నారు. కావున శక్తులు లేక పిల్లలైన మీ పని - తల్లిని ప్రత్యక్షం చేయడము. చాలా మంచి-మంచి కుమార్తెలు కూడా ఉన్నారు, వారి పురుషార్థం చాలా బాగా నడుస్తుంది. కౌరవ సాంప్రదాయంలో కూడా కొంతమంది ముఖ్యమైనవారి పేర్లు ఉన్నాయి కదా, వారు అక్కడ మహారథులు. ఇక్కడ కూడా మహారథుల పేర్లు ఉన్నాయి. అందరికన్నా పెద్దవారు శివబాబా, ఉన్నతోన్నతమైన భగవంతుడు. వారి నివాస స్థానము ఉన్నతమైనది. వాస్తవానికి ఆత్మలైన మన నివాస స్థానము కూడా ఉన్నతమైనది. మనుష్యులు కేవలం మహిమను చేస్తూ ఉంటారు కానీ ఏమీ తెలియదు. ఆత్మలైన మనం కూడా అక్కడి నివాసులమే. కానీ మనం జనన-మరణాలలోకి వచ్చి పాత్రను అభినయించాల్సి ఉంటుంది. వారు జనన-మరణాలలోకి రారు. వారికి కూడా పాత్ర ఉంది, కానీ అది ఎటువంటి పాత్ర -

ఇది కూడా మీకు తెలుసు. ఇది శివబాబా రథమని ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు. ఇది అశ్వము లేక గుర్రము కూడా. అంతేకానీ ఆ గుర్రపు బండి యొక్క విషయమేమీ కాదు. ఈ పొరపాట్లు ఏవైతే జరిగాయో, ఇవి డ్రామాలో నిశ్చితమై ఉన్నాయి. అర్ధకల్పము మనం కూడా ఆ పొరపాట్లలోనే భ్రమిస్తూ-భ్రమిస్తూ పూర్తిగా తప్పిపోయాము. ఇప్పుడు ప్రకాశము లభించడంతో చాలా అప్రమత్తంగా అయ్యాము. ఈ పాత ప్రపంచం సమాప్తమవ్వనున్నదని, మనం నష్టోమోహులుగా అవ్వాలని తెలుసు. కమలపుష్ప సమానంగా గృహస్థ వ్యవహారంలో ఉంటూ నష్టోమోహులుగా అవ్వడానికి పురుషార్థం చేయాలి. సంబంధాలైతే అందరితోనూ నిర్వర్తించాలి, కలిసి ఉండాలి కూడా. కల్పక్రితం తయారైనట్లే ఈ భట్టీ కూడా తయారవ్వాల్సి ఉంది. ఇప్పుడైతే గృహస్థ వ్యవహారంలో ఉంటూనే శ్రమించాలి అని అంటారు. ఇక్కడ ఇళ్ళు-వాకిళ్ళను వదలాల్సిన విషయమేమీ లేదు. మనమైతే ఇంట్లోనే కూర్చుని ఉన్నాము కదా. ఎంతమంది పిల్లలు ఉన్నారు. లౌకికమువారు కూడా ఉండేవారు కదా. ఏమీ విడిచిపెట్టలేదు. సన్యాసులైతే అడవుల్లోకి వెళ్ళిపోతారు. మనమైతే పట్టణములో కూర్చున్నాము. కావున వారితో సంబంధాలను నిర్వర్తించాలి. వీరు తండ్రి యొక్క రచన. తండ్రి సంపాదించి పిల్లలకు వారసత్వాన్ని ఇస్తారు. మొదట కామ వికారము యొక్క వారసత్వాన్ని ఇస్తారు. ఆ తర్వాత దాని నుండి విడిపించి నిర్వికారులుగా తయారుచేయడం ఒక్క తండ్రి పనే. కొన్ని చోట్ల అయితే పిల్లలు తల్లిదండ్రులకు జ్ఞానాన్ని ఇస్తారు, కొన్నిచోట్ల తండ్రి పిల్లలకు జ్ఞానాన్ని ఇస్తారు.

ఇది రాజయోగము, అది హఠయోగము. ఆత్మకు పరమాత్మ నుండి జ్ఞానం లభిస్తుంది. నేను (బ్రహ్మ) రాజులకే రాజుగా ఉండేవాడిని, ఇప్పుడు నిరుపేదగా అయ్యాను. నిరుపేద నుండి రాజు అని అంటూ ఉంటారు. సూర్యవంశీయులమైన మేము ఇప్పుడు శూద్రవంశీయులుగా అయ్యామని పిల్లలకు తెలుసు. నరకము మరియు స్వర్గము వేర్వేరు అని కూడా అర్థం చేయించాల్సి ఉంటుంది. మనుష్యులకు ఇది తెలియదు. మీలో కూడా ఎంతమంది పిల్లలకు అసలేమీ తెలియదు ఎందుకంటే భాగ్యములోనే లేకపోతే ఇక పురుషార్థము ఏమి చేస్తారు? కొందరి భాగ్యములో అసలేమీ లేదు, కొందరి భాగ్యములో అంతా ఉంది. భాగ్యము పురుషార్థము చేయిస్తుంది. భాగ్యము లేకపోతే పురుషార్థం ఏమి చేస్తారు? ఒకే స్కూలు ఉంది, అది కొనసాగుతూ ఉంటుంది. కొందరు పిల్లలు మధ్యలో పడిపోతారు, కొందరు నడుస్తూ-నడుస్తూ మరణిస్తారు. జన్మ తీసుకోవడం మరియు మరణించడం అనేది ఎంతగానో జరుగుతూ ఉంటుంది. ఈ జ్ఞానం ఎంత అద్భుతమైనది! జ్ఞానమైతే చాలా సహజమైనది, ఇకపోతే కర్మాతీత అవస్థను పొందడంలోనే శ్రమ అంతా ఉంది. ఎప్పుడైతే వికర్మలు వినాశనమవుతాయో, అప్పుడే ఎగురగలుగుతారు. ధ్యానము కన్నా జ్ఞానము శ్రేష్ఠమైనది. ధ్యానములో మాయ విఘ్నాలు ఎన్నో వస్తాయి, అందుకే ధ్యానము కన్నా జ్ఞానము మంచిది. యోగము కన్నా జ్ఞానము మంచిది అని కాదు. ధ్యానము విషయములోనే ఈ విధంగా చెప్పడం జరుగుతుంది. అలా ధ్యానములోకి వెళ్ళేవారు ఈ రోజు లేరు. యోగములోనైతే సంపాదన ఉంటుంది, వికర్మలు వినాశనమవుతాయి. ధ్యానములో సంపాదన ఏమీ లేదు. యోగము మరియు జ్ఞానములో సంపాదన ఉంది. జ్ఞానం మరియు యోగం లేకుండా ఆరోగ్యవంతులుగా, ఐశ్వర్యవంతులుగా అవ్వలేరు. ఇక అలా విహరించడమేది ఒక అలవాటుగా అయిపోతుంది, అది కూడా మంచిది కాదు. ధ్యానము ఎంతో నష్టపరుస్తుంది. జ్ఞానం ఒక్క క్షణానికి సంబంధించినది. యోగం ఒక్క క్షణానికి సంబంధించినది కాదు. ఎప్పటివరకైతే జీవించాలో అప్పటివరకూ యోగాన్ని జోడిస్తూనే ఉండాలి. జ్ఞానం సహజమైనదే, ఇకపోతే సదా ఆరోగ్యవంతులుగా, నిరోగులుగా అవ్వడంలో శ్రమ ఉంది. ఉదయమే లేచి స్మృతిలో కూర్చోవడంలో కూడా ఎన్నో విఘ్నాలు కలుగుతాయి. పాయింట్లు తీస్తున్నా సరే బుద్ధి ఎక్కడెక్కడికో వెళ్ళిపోతూ ఉంటుంది. అందరికన్నా ఎక్కువ తుఫానులైతే మొదటి నంబరులో ఉన్నవారికే వస్తాయి కదా. శివబాబాకైతే రావు. తుఫానులైతే ఎన్నో వస్తాయి అని బాబా సదా అర్థం చేయిస్తూ ఉంటారు. ఎంతగా స్మృతిలో ఉండేందుకు ప్రయత్నిస్తారో, అంతగా ఎక్కువ తుఫానులు వస్తాయి. వాటికి భయపడకూడదు, స్మృతిలో ఉండాలి, స్థిరముగా ఉండాలి. తుఫాను కదిలించలేకపోవాలి, ఇది అంతిమములోని అవస్థ. ఇది ఆత్మిక రేస్. శివబాబాను స్మృతి చేస్తూ ఉండండి. ఇవి కూడా అర్థం చేసుకోవాల్సిన మరియు ధారణ చేయాల్సిన విషయాలు. ధనాన్ని దానం చేయకపోతే ధారణ జరుగదు. పురుషార్థం చేయాలి. ఎవరికైనా ఇద్దరు తండ్రుల పాయింటును అర్థం చేయించడం చాలా సహజము. తండ్రి 21 జన్మల వారసత్వాన్ని ఇస్తారని కూడా మీకే తెలుసు. ఈ లక్ష్మీ-నారాయణులకు తండ్రి ద్వారా 21 జన్మల వారసత్వం లభించింది అని మీరు అంటారు. తండ్రి వారికి రాజయోగాన్ని నేర్పించారు. వారికి భగవంతుడు ఈ వారసత్వాన్ని ఇచ్చారు అని ఇంకెవ్వరూ ఈ విధంగా చెప్పలేరు. ప్రపంచములో కొందరు ఒక విషయానికి, మరికొందరు ఇంకో విషయానికి సంతోషపడుతూ ఉంటారు. మీరు ఏ విషయానికి సంతోషపడతారు అనేది ఎవ్వరికీ తెలియదు. మనుష్యులైతే అల్పకాలికముగా క్షణభంగురమైన సంతోషాన్ని జరుపుకుంటారు. మీరు సత్యమైన బ్రాహ్మణ కుల భూషణులు, మీరు యోగులు మరియు జ్ఞానులు. మీ

ఈ అతీంద్రియ సుఖపు సంతోషము గురించి ఇంకెవ్వరూ తెలుసుకోలేరు. వారు ఏమేమో కష్టపడుతూ ఉంటారు. చంద్రునిపైకి వెళ్ళే పురుషార్థం చేస్తారు, ఎంతో కష్టంతో కూడిన శ్రమ చేస్తారు. వారందరి శ్రమ వృధా అవ్వనున్నది. మీరు ఏ కష్టమూ లేకుండా ఎవ్వరూ వెళ్ళలేని స్థానానికి వెళ్ళేందుకు పురుషార్థము చేస్తారు. పూర్తిగా ఉన్నతోన్నతమైన పరంధామానికి వెళ్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. గృహస్థ వ్యవహారములో ఉంటూ నష్టోమోహులుగా కూడా అవ్వాలి. దానితోపాటు అందరితో సంబంధాలను నిర్వర్తిస్తూ కమలపుష్ప సమానముగా ఉండాలి.

2. ధారణ చేయడానికి జ్ఞాన ధనాన్ని తప్పకుండా దానం చేయాలి. జ్ఞానము మరియు యోగముతో మీ సంపాదనను జమ చేసుకోవాలి. అంతేకానీ ధ్యానము-సాక్షాత్కారముల ఆశను ఉంచుకోకూడదు.

వరదానము:- సంతుష్టతా సర్టిఫికేట్ ద్వారా భవిష్య రాజ్య భాగ్యపు సింహాసనాన్ని ప్రాప్తి చేసుకునే సంతుష్టమూర్త భవ

సంతుష్టంగా ఉండాలి మరియు సర్వులను సంతుష్టపరచాలి - ఈ స్లోగన్ సదా మీ మస్తకమనే బోర్డుపై రాసి ఉండాలి ఎందుకంటే ఈ సర్టిఫికేట్ కలవారే భవిష్యత్తులో రాజ్య భాగ్యపు సర్టిఫికేట్ ను తీసుకుంటారు. కావున ప్రతిరోజూ అమృతవేళ ఈ స్లోగన్ ను స్మృతిలోకి తీసుకురండి. ఏ విధంగా బోర్డుపై స్లోగన్ ను వ్రాస్తారో, అదే విధంగా సదా మీ మస్తకమనే బోర్డుపై ఈ స్లోగన్ ను వ్రాసి ఉంచినట్లయితే అందరూ సంతుష్టమూర్తులుగా అవుతారు. ఎవరైతే సంతుష్టులుగా ఉంటారో, వారు సదా ప్రసన్నులుగా ఉంటారు.

స్లోగన్:- పరస్పరములో స్నేహము మరియు సంతుష్టతా సంపన్నమైన వ్యవహారం చేసేవారే సఫలతామూర్తులుగా అవుతారు.